SALTOC Project
Title: Āndhrasacitra vārapatrika
Imprint: Vijayawada: S. Nageswara Rao
OCLC: 6664526
Volume 75, number 9 (Nov 6, 1981)
TOC Supplied by: University of Texas Libraries

# ఆంధ్ర సచిత్ర వారపత్రిక



# మనలో మాట

గత వారం ప్రచురించిన ★ ఇది ప్రశ్న - అది జవాబు ★ కోరిక ★ నిజమైన పుత్రుడు; ఈ వారం వేసిన ★ పచ్చతోరణం ★ మానవత్వం కథలతో దీపావళి కథల పోటీలో రు. 600 లు బహుమతి పొందిన అయిదు కథల ప్రచురణ పూర్తి అయింది.

ఎప్పటి మాదిరిగానే ఈసారి కూడా పాఠకుల కోసం దీపావళి కథలపై బాలట్‌ని, వ్యాస రచన పోటీని నిర్వహిస్తున్నాము.

సంపాదకుని ఎన్నికలో బహుమతి పొందిన ఈ అయిదు కథలలో అత్యుత్తమమైన కథ పేరుని పాఠకులు ఈ క్రింద యిచ్చిన బాలట్ పత్రంలో పేర్కొనవలసిందిగా కోరుతున్నాము. అలాగే బహుమతి పొందిన ఈ అయిదు కథలనీ సమీక్షిస్తూ వెయ్యి అక్షరాలకి మించకుండా ఒక వ్యాసం రాసి, దానితోపాటు పూర్తి చేసిన బాలట్ పత్రాన్ని జతచేసి పంపాలి. వ్యాసం రాసినా, రాయకపోయినా పాఠకు లందరూ బాలట్ పత్రాన్ని పూర్తిచేసి పంపవచ్చు. వ్యాసం రాసిన వారు విధిగా బాలట్ పత్రాన్ని పూర్తిచేసి వ్యాసంతో జతచేసి పంపాలి.

వ్యాసం మీద, బాలట్ పత్రంలోనూ రాసిన వారి పూర్తి పేరు, చిరునామా స్పష్టంగా రాయాలి. వ్యాసాలు పంపే కవరు మీద "దీపావళి కథలపై వ్యాస రచన పోటీకి" అని స్పష్టంగా రాసి, సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, గాంధీనగరం, విజయవాడ – 520 003 అన్న చిరునామాకి పంపాలి.

వ్యాసం లేకుండా బాలట్ పత్రాన్ని మాత్రమే పంపేవారు కవరుపై "దీపావళి కథల బాలట్ పత్రం" అని రాసి పై చిరునామాకే పంపాలి.

వ్యాసరచన పోటీలో మొదటి బహుమతి పొందిన వ్యాసానికి రు. 250 లు, రెండవ బహుమతి పొందిన వ్యాసానికి రు. 150 లు, మూడవ బహుమతి పొందిన వ్యాసానికి రు. 100 లు అందజేస్తాము.

పాఠకుల తీర్పుని అనుసరించి బాలట్‌లో మొదటి, రెండవ, మూడవ స్థానాలలో వచ్చిన కథలకి వరుసగా రు. 600 లు, రు. 500 లు, రు. 400 లు అదనపు బహుమతులుగా ఆయా కథా రచయిత(త్రు)లకి అందజేస్తాము. నాలుగవ, అయిదవ స్థానాలలో వచ్చిన కథలకి ఒక్కొక్కదానికీ రు. 250 లు చొప్పున కన్సొలేషన్ బహుమతి లభిస్తుంది. ఈ అయిదుగురు కథా రచయిత(త్రు)లనీ సంక్రాంతి సంచికలో పరిచయం చేస్తాము.

పాఠకులందరూ ఉత్సాహంతో పాల్గొని బాలట్‌ని, వ్యాస రచన పోటీని జయప్రదం చేస్తారని ఆశిస్తున్నాము.

.... .... .... .... .... .... .... .... .... .... .... .... .... .... .... .... ....

## ఆంధ్రసచిత్రవారపత్రిక

## బాలట్ పత్రం : ముగింపు తేది 21-11-81

నాకు నచ్చిన దీపావళి కథ

కథ పేరు : "..................................................."

పంపిన వారి పూర్తి పేరు : ..................................................

చిరునామా : ..................................................

..................................................


ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభు ప్రసాద్
సంపాదకుడు
[1938 1972]
శుక్రవారం : 6-11-81
దుర్మతి నామ సం. కార్తిక శు. నవమి
సంపుటము 75 సంచిక 9
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ
*
విడిప్రతి వెల రు. 1-25 పైసలు
ఆంధ్ర పత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520 003


## విషయానుక్రమణిక


ముఖచిత్రం :
"దీపావళి ముచ్చట"
(చిత్రరచన బాబు)

బహుమతి పొందిన కథలు :
పచ్చతోరణం ... 6
మానవత్వం ... 26

కథలు :
అత్తగారూ పట్టుచీరలూ ... 34
ఓ సత్యం కథ (పెద్దకథ) ... 46

సీరియల్ కథలు :
కోరికతీరేవేళ (ప్రారంభం) ... 19
జీవితవనంలో కొత్తగాలి ... 62

వ్యాసాలు శీర్షికలు
[illegible] — 6, ... 14, ... 24, ... 16, ... 38, ... 40, ... 66, ... 50


